**ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం**

**ప్రాంతీయ వార్తా విభాగం**

**జాతీయ వార్తలు**

**తేదీ: 22.05.2024** **సమయం :12.30 గంటలు**

**ముఖ్యాంశాలు**

1. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ రోజు ఉత్తర్ ప్రదేశ్ లో రెండు చోట్ల ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారు.
2. సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా చివరిపైన ఆరు, ఏడు విడతల పోలింగ్ కు ప్రధాన రాజకీయపార్టీల నాయకులు ఉధృతంగా ప్రచారం చేస్తున్నారు.
3. ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్ ఖర్ ఈరోజు ఇరాన్ కు బయలుదేరి వెళ్ళారు. ఇరాన్ అధ్యక్షుడు రైసీ అంత్యక్రియల్లో ఉపరాష్ట్రపతి పాల్గొంటారు.
4. ఐపీఎల్ పోటీల్లో భాగంగా అహ్మదాబాద్ లో ఈరోజు జరిగే ఎలిమినేటర్ మ్యాచ్ లో రాయల్ ఛాలెంజర్స్ జట్టు, బెంగళూరు ఛాలెంజర్స్ జట్లు తలపడతాయి.

----------------

**WB- AMIT SHAH & JP NADDA**

సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా మిగిలిన 6, 7 విడతల ఎన్నికల కోసం అన్ని పార్టీల నాయకులు ఉధృతంగా ప్రచారం చేస్తున్నారు. ఉత్తర్ ప్రదేశ్ లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈరోజు రెండు సభల్లో పాల్గొంటారు. బీజేపీ జాతీయాధ్యక్షుడు జేపీ నడ్డా పశ్చిమ బెంగాల్ లోని ఉత్తర, దక్షిణ కోల్ కతా నియోజకవర్గాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా పశ్చిమ బెంగాల్ లోని కాంతి, ఘటాల్, పురులీయా, బంకురా నియోజక వర్గాల్లో పర్యటిస్తారు. నిన్న వారణాశిలో పర్యటించిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విపక్ష ఇండి కూటమిపై విమర్శలు చేశారు. ఇండి కూటమి మహిళా రిజర్వేషన్లను వ్యతిరేకించిందని నరేంద్ర మోదీ ఆరోపించారు. సమాజ్ వాదీ, కాంగ్రెస్ హయాంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందన్నారు. హర్యానా, పంజాబ్ అభివృద్ధిలో వెనుకబడ్డాయని కాంగ్రెస్ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ఛండీఘర్ లో ఆరోపించారు. మరోవైపు ఢిల్లీలో లోక్ సభ ఎన్నికలకు మూడు రోజుల వ్యవధి మాత్రమే ఉంది. దీంతో నేతల ప్రచారాలు ఊపందుకున్నాయి. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ద్వారకలో జరిగే ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారు. కాంగ్రెస్ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కూడా ఢిల్లీలో ప్రచారం చేయనున్నారు. (NSD)

---------------

**UP RALLIES**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈరోజు ఉత్తర్ ప్రదేశ్ లోని బస్తీ, శ్రవస్తీ నియోజకవర్గాల్లో జరిగే ఎన్నికల సభల్లో పాల్గొంటారు. యూపీ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ సుల్తాన్ పూర్, బలరాంపూర్, సిద్ధార్థ్ నగర్ తదితర నియోజకవర్గాల్లో పర్యటిస్తారు. బీఎస్.పీ అధ్యక్షురాలు మాయావతి సుల్తాన్ పూర్ లో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తారు. సమాజ్ వాదీ పార్టీ అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్ అజంఘడ్ లో ఎన్నికల ప్రచార సభల్లో పాల్గొంటారు.

(NSD)

---------------

**VICE-PRESIDENT**

ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్ ఖర్ నేడు ఇరాన్ కు వెళుతున్నారు. ఇరాన్ అధ్యక్షుడు రైసీ

అంత్యక్రియల్లో ఆయన పాల్గొంటారు. ఈ నెల 19న ఇరాన్ అధ్యక్షుడు రైసీ, విదేశాంగమంత్రి హుసేన్ అమీర్ సహా ఇతర అధికారులు హెలికాప్టర్ ప్రమాదంలో మరణించారు. మరోవైపు విదేశాంగమంత్రి ఎస్.జైశంకర్ కొత్తఢిల్లీలోని ఇరాన్ రాయబార కార్యాలయాన్ని సందర్శించి ఇరాన్ అధ్యక్షుడు రైసీకి నివాళులర్పించారు.

(NSD)

--------------

**CONSTITUENCY PROFILE- NEW DELHI**

సార్వత్రిక ఎన్నికల 6వ విడతలో భాగంగా ఢిల్లీలోని 7 లోక్ సభ స్థానాల్లో ఈ నెల 25న ఎన్నికలు జరగనున్నాయి. న్యూఢిల్లీ, చాందినీచౌక్, ఈశాన్య ఢిల్లీ, వాయువ్య ఢిల్లీ, తూర్పు ఢిల్లీ, పశ్చిమ ఢిల్లీ, దక్షిణ ఢిల్లీ లోక్ సభ నియోజకవర్గాల్లో ఉధృతంగా ఎన్నికల ప్రచారం జరుగుతోంది. న్యూఢిల్లీ లోక్ సభ నియోజకవర్గం 1951లో ఏర్పాటైంది. (NSD)

----------------

**CONGRESS-THAROOR**

ప్రస్తుత లోక్ సభ ఎన్నికల్లో ఘనవిజయం సాధిస్తామని భారతీయ జనతా పార్టీ పగటి కలలు కంటోందని కాంగ్రెస్ ఎం.పీ శశిథరూర్ అన్నారు. కొత్త ఢిల్లీలో ఈరోజు ఆయన మీడియాతో మాట్లాడుతూ... 2019 ఎన్నికల్లో సాధించిన ఫలితాలు పునరావృతం అవుతాయని బీజేపీ భావించడం సరికాదని అన్నారు. ఓటింగ్ విషయంలో బీజేపీ కంచుకోటలు బద్దలయ్యాయని అన్నారు. ఇండీకూటమిలోని అభ్యర్థులు మెరుగైన ఫలితాలు సాధిస్తారని శశిథరూర్ ఆశాభావం వ్యక్తం చేశారు. (NSD)

----------------

**AAP-BJP**

ఆమ్ ఆద్మీ పార్టీ పైన, ఢిల్లీ ప్రజలపైన భారతీయ జనతా పార్టీ కుట్రపన్నిందని ఆప్ ధ్వజమెత్తింది. కొత్తఢిల్లీలో ఈరోజు ఆప్ పార్టీ సీనియర్ నేత అతిషి విలేకరులతో మాట్లాడుతూ... బీజేపీ ప్రభుత్వం ఢిల్లీకి నీటి సరఫరా నిలిపివేసి జాతీయ రాజధానిలో నీటి

సంక్షోభాన్ని సృష్టించిందని ఆరోపించారు. హరియాణా ప్రభుత్వం యమునా నీటిని ఢిల్లీకి రాకుండా అడ్డుకుంటోందని తమ దర్యాప్తులో తేలినట్లు ఆమె చెప్పారు. యమునా నదిలో నీటి నిల్వలు గతంలో ఎన్నడూ లేనిస్థాయికి పడిపోయినట్లు చెప్పారు.

(NSD)

----------------

**MUMBAI-BILLBOARD ACCIDENT**

మహారాష్ట్ర ఘట్కోపార్ బిల్ బోర్డ్ ప్రమాదం కేసులో విచారణకు ముంబై క్రైం బ్రాంచ్ ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేసింది. ఈ బృందంలో ఆరుగురు అధికారులు ఉన్నారు. బిల్ బోర్డ్ కంపెనీ యాజమాని భవేష్ భిడే నివాసంలో సిట్ అధికారులు సోదాలు జరిపారు. ఈ ప్రమాదానికి బాధ్యులుగా భావిస్తున్న కంపెనీ ఉద్యోగులతో మాట్లాడి వివరాలు సేకరించారు. భిడేను రాజస్థాన్ లోని ఉదయ్ పూర్ లో గతవారం ముంబై క్రైం బ్రాంచ్ అరెస్టు చేసింది. ఈ నెల 13న భారీ ఈదురుగాలులకు ముంబైలోని ఘట్కోపార్ ప్రాంతంలో ఓ పెట్రోల్ బంక్ పై భారీ బిల్ బోర్డ్ పడింది. ఈ ఘటనలో 17మంది చనిపోయారు. 75 మంది గాయపడ్డారు.

(NSD)

----------------

**JHARKHAND-SINHA- NOTICE**:

ఝార్ఖండ్లో హజారీ బాగ్ లో ప్రస్తుత బీజేపీ ఎంపీ జయంత్ సిన్హా ఎన్నికల్లో ఓటు వేయనందుకు రాష్ట్ర బిజెపి ఆయనకు షోకాజ్ నోటీస్ జారీ చేసింది. చత్ర కోడర్మ, హజారీబాగ్ పార్లమెంటరీ స్థానాలకు ఐదో విడత పోలింగ్లో ఎన్నికలు జరిగాయి. జయంత్ సిన్హా తన ఓటు హక్కు వినియోగించుకోకపోవడం వల్ల పార్టీ ప్రతిష్ట దెబ్బతిన్నదని పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆదిత్య సాహో నోటీసు జారీ చేశారు. షోకాజ్ నోటీసుకు జవాబు ఇచ్చేందుకు జయంత్ సిన్హాకు పార్టీ రెండు రోజులు గడువు ఇచ్చారు. మరోవైపు జయంత్ సిన్హా తండ్రి మాజీ కేంద్రమంత్రి యశ్వంత్ సిన్హా తన భార్యతో కలిసి ఓటు హక్కు వినియోగించుకున్నారు.(NSD)

---------------

**AAP MLA-BJP:**

పంజాబ్ కి చెందిన ఆమ్ ఆద్మీ పార్టీ మాజీ ఎమ్మెల్యే జగ్బీర్ సింగ్ బ్రార్ భారతీయ జనతా పార్టీలో చేరారు. బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి తరుణ్ చూగ్ సమక్షంలో న్యూఢిల్లీలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆయనను పార్టీలో చేర్చుకున్నారు.

(NSD)

---------------

**NAVY CHIEF ADDRESS**

జాతీయ సముద్రయాన ప్రయోజనాలను పరిరక్షించడమే భారత నౌకాదళ మనుగడ లక్ష్యమని నౌకాదళ ప్రధానాధికారి అడ్మిరల్ దినేష్ కె.త్రిపాటి అన్నారు. కొత్తఢిల్లీలో నిన్న నూతన అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ... ఆత్మనిర్భర్ సాధన కోసం భారతనౌకాదళం అచెంచలైన నిబద్ధతతో ఉందని అన్నారు. నౌకాదళ సిబ్బంది అంకితభావం, వృత్తిపరమైన నిబద్ధతతో బాధ్యత నిర్వర్తిస్తున్నారని అడ్మిరల్ త్రిపాటి చెప్పారు.

(NSD)

----------------

**PM-DEEPINDER GOYAL**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మనదేశంలో అతిపెద్ద ఆహార అగ్రిగేటర్ యాప్ వ్యవస్థాపకుడు దీపేందర్ గోయల్ ను అభినందించారు. ఈ యాప్ వ్యవస్థాపకుడి వీడియోను ప్రధానమంత్రి సామాజిక మాధ్యమంలో పంచుకుంటూ.... గోయల్ చేసిన గట్టి శ్రమను శ్లాఘించారు. గోయల్ ప్రస్థానం అసంఖ్యాక యువతకు ప్రేరణను ఇస్తుందని ప్రధానమంత్రి అన్నారు.

(NSD)

----------------

**PUNE BOAT SUNK**

మహారాష్ట్ర పూణే జిల్లా ఇందాపూర్ తాలూకాలోని ఉజ్జయిని ఆనకట్ట సమీపంలో పడవ నీటిలో మునిగిపోయింది. ఏడుగురు ప్రయాణికులు గల్లంతయ్యారు. గల్లంతైన వారి కోసం NDRF బృందాలు గాలింపు చర్యలు ప్రారంభించాయి. పడవ ఇందాపూర్ తాలూకాలోని కాలాషి నుంచి సోలాపూర్ జిల్లా కర్మల తాలూకాకు చెందిన కుగావ్ కు ప్రయాణిస్తున్న సమయంలో బలమైన గాలులు వీచిన కారణంగా పడవ నీటిలో మునిగింది. ప్రమాద సమయంలో పడవలో

ఇద్దరు మహిళలు, ఇద్దరు చిన్నారులతో సహా ఎనిమిది మంది ఉన్నారు. ప్రయాణీకుల్లో ఒకరైన అసిస్టెంట్ పోలీస్ ఇన్స్పెక్టర్ రాహుల్ డోంగ్రే నీటిలోకి దూకి ఈదుకుంటూ సురక్షితంగా బయటపడ్డారు. (NSD)

----------------

**NT. IPL CRICKET**

ఐపీఎల్ క్రికెట్ పోటీల్లో భాగంగా అహ్మదాబాద్ లో నిన్న జరిగిన మ్యాచ్ లో కోల్క్ కతా నైట్ రైడర్స్ జట్టు సన్ రైజర్స్ హైదరాబాద్ జట్టును 8 వికెట్ల తేడాతో ఓడించి ఫైనల్ కు చేరుకుంది. హైదరాబాద్ జట్టు నిర్దేశించిన 160 పరుగుల విజయ లక్ష్యాన్ని కోల్ కతా జట్టు 13.4 ఓవర్లలో 2 వికెట్లు కోల్పోయి సాధించగలిగింది. శ్రేయస్ అయ్యర్ 58 పరుగులు, వెంకటేష్ అయ్యర్ 51 పరుగులు చేశారు. తొలుత బ్యాటింగ్ చేసిన హైదరాబాద్ 19.3 ఓవర్లలో 159 పరుగులకే అలౌట్ అయింది. రాహుల్ త్రిపాటీ 55 పరుగులు చేశారు. కాగా ఈరోజు అహ్మదాబాద్ లో రాజస్థాన్ రాయల్స్ జట్టు, రాయల్ ఛాలేంజర్స్ బెంగళూరు జట్టుతో ఆడుతుంది. ఈ మ్యాచ్ లో విజేత జట్టు సెకండ్ క్వాలీఫైయర్స్ మ్యాచ్ లో ఎల్లుండి సన్ రైజర్స్ జట్టుతో ఆడుతుంది. ఈ నెల 26న ఫైనల్ మ్యాచ్ జరుగుతుంది. (NSD)

---------------

**RAJASTHAN HEATWAVE**

రాజస్థాన్ లో పలు ప్రాంతాల్లో గత ఐదు రోజుల నుంచి తీవ్రమైన వడగాలులు వీస్తున్నాయి. అనేక చోట్ల 45డిగ్రీలపైన ఉష్ణోగ్రతలు నమోదౌతున్నాయి. నిన్న 8 చోట్ల ఉష్ణోగ్రతలు 46 డిగ్రీలపైగా నమోదయ్యాయి. పగలు, రాత్రి ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 5,6 డిగ్రీలు ఎక్కువగా ఉంటున్నాయి. కాగా రాష్ట్రంలో అనేక చోట్ల వచ్చే మూడురోజుల పాటు తీవ్రమైన వడగాల్పులు వీచే అవకాశం ఉంటుందని వాతావరణ శాఖ హెచ్చరించింది. (NSD)

----------------

**PKM/SK FSP-I 22.05.2024**

**CONSTITUENCY PROFILE- NEW DELHI (WITH VC)**

All Seven Lok Sabha seats of Delhi will go to polls on the sixth phase of Lok Sabha polls on the 25th of this month. These constituencies are New Delhi, Chandni Chowk, North East Delhi, North West Delhi, East Delhi, West Delhi and South Delhi. In our series covering profiles of key constituencies across States and Union Territories during the Lok Sabha elections, today we bring you a report on the New Delhi Lok Sabha Constituency in the national capital. More from our correspondent.......

**(VC-ANUPAM)**

***Created in 1951, New Delhi Lok Sabha seat, also referred to as 'VIP constituency' is one of the high profile seats of the country. It was first represented by freedom fighter and Kisan Mazdoor Praja party leader Sucheta Kriplani and later by greats like Atal Bihari Vajpayee, Lal Krishna Advani, K C Pant, Actor Rajesh Khanna and eminent administrator Jagmohan. BJP has won the seat 10 times and Congress 7 times. Last time in 2019 the New Delhi seat saw 56.91 per cent polling and Meenakshi Lekhi of BJP defeated Ajay Maken of Congress with a margin of over two lakh 56 thousand votes. This time BJP has fielded Late former Union Minister Sushma Swaraj's daughter and Supreme Court lawyer Bansuri Swaraj. She is facing AAP's Somnath Bharti who is also an advocate and MLA. Raaj Kumar Anand, a disgruntled AAP leader and a former Delhi minister is in the fray on a BSP ticket. The seat primarily comprises shopkeepers, traders and government employees among others. Air pollution, traffic jams, bottleneck roads and lack of parking spaces are some of the key issues of people in the area. The New Delhi constituency has an electorate of over 15 lakh 25 thousand comprising eight lakh 30 thousand male voters, six lakh 94 thousand female voters, and 78 third-gender voters. There are over 16 thousand elderly, six thousand Persons with Disabilities and over 22 thousand First Time Voters. With Durgesh, Anupam Mishra, Akashvani News, Delhi.***

**<><>ANUPAM/DURGESH/0830**

**PKM** **FSP-I**

**22.05.2024**

**NAVY CHIEF ADDRESS**

Chief of Naval Staff Admiral Dinesh K Tripathi has emphasised that the reason for existence of Indian Navy is to remain combat ready at all times to safeguard national maritime interests. In his maiden address to officers posted in Naval Headquarters in New Delhi yesterday, the Chief of Naval Staff reiterated the unwavering commitment of the Indian Navy towards Aatmanirbharta.

Admiral Dinesh also laid emphasis on finding in-house solutions, pole vaulting innovation and embracing niche technologies to address the existing and emerging challenges in the maritime domain. He reminded Naval Headquarters staff of the security environment and consequent actions required by the Navy. He exhorted NHQ, officers to remain focused on being the solution providers and prioritising outcomes towards a combat ready credible, cohesive and future ready force.

The Chief of Naval Staff further praised the dedication and professionalism demonstrated by the personnel in meeting all mandated tasks by the service.

**<><>PALLAVI/1005HRS**

**PKM/SK FSP-I 22.05.2024**

**PM-DEEPINDER GOYAL**

Prime Minister Narendra Modi appreciated the journey of Deepinder Goyal, founder of India's one of the largest food aggregator app. Sharing a video of Mr. Goyal in a social media post, Mr. Modi said that hardwork ranks supreme. He said that Mr. Goyal's journey motivates countless youngsters to pursue their entrepreneurial dreams. Mr. Modi further expressed the government's committment to providing the right environment for the startups to flourish.

**<><>ARPITA/1034**

**PKM/SK FSP-I 22.05.2024**

**AAP-BJP**

Aam Admi Part today came down heavily on Bharatiya Janata Party for alleged conspiracy against the AAP and the people of Delhi. Briefing

media in New Delhi today, Senior AAP leader Atishi alleged that the BJP has stopped the water flow to Delhi to cause a water crisis in the National Capital. She said that a reported investigation has revealed that Haryana Government is stopping the Yamuna water flow to Delhi. Ms. Atishi further added, the Yamuna level has reached a historic low.

**(S/B ATISHI)**
**https://x.com/AtishiAAP/status/1793139846241788304**

**<><>ARPITA/1054 HRS**

**PKM/SK FSP-I 22.05.2024**

**MUMBAI-BILLBOARD ACCIDENT**

The Mumbai Crime Branch has formed a Special Investigation Team (SIT) in the Ghatkopar billboard accident case. 17 people have been killed and around 75 people were injured in the accident.

According to officials, a total of 6 officers have been appointed in the SIT. Officials also informed that the SIT searched the residence of Bhavesh Bhide, the owner of the company responsible for the billboard and spoke to some of the employees of the company.

Last week, the Mumbai Crime Branch apprehended Bhavesh Bhide in Udaipur, Rajasthan and brought to Mumbai. A massive billboard collapsed on a petrol pump in Ghatkopar area in Mumbai during a storm on 13 May.

**<><>C PRATHANA/MUMBAI/MAIL/1038**

**PKM FSP-I**
**22.05.2024**

**VP-IRAN VISIT**

Vice President Jagdeep Dhankhar today embarked on a visit to Tehran in Iran. During his visit, Mr. Dhankhar will attend the official ceremony to pay condolences on the demise of Iranian President Dr. Seyyed Ebrahim Raisi and Foreign Minister Dr. Hossein Amir-Abdollahian who were killed in a helicopter crash on 19th of this month.

**<><>PALLAVI/0947 HRS**

**PKM/SK FSP-I 22.05.2024**

**RAJASTHAN HEATWAVE**

Most of the parts of Rajasthan are in the grip of severe heat and heat

waves for the last five days. The day temperature is being measured above 45 degrees Celsius at most of the places in the state. The mercury reached above 46 degrees Celsius at eight places in the state yesterday. Day and night temperatures are being measured five to six degrees above normal temperature in the entire state. The Met Department has issued a red alert of severe heat waves for the next three days for most of the parts of the state. More from our correspondent :

***"Temperatures are soaring past the 46°C mark in some areas of the state, impacting daily life, forcing people to stay indoors during the hottest part of the day and straining essential resources like power. Municipal bodies are sprinkling water on the roads to protect against the heat in many cities. In view of the heat wave and heat stroke possibilities, the state government has canceled the leave of all medical personnel and has restricted them not to leave the headquarters. In view of the extreme heat, instructions have also been given to ensure uninterrupted supply of electricity and water across the state. According to Met Center Jaipur, the temperature is expected to increase further in the next 48 hours. Jitendra Dwivedi, Akashwani News, Jaipur."***

**<><>JITENDRA DWIVEDI/JAIPUR/MAIL/1159 HRS**

**PKM FSP- 22.05.2024**

**CONGRESS-THAROOR**

Congress MP Shashi Tharoor today termed BJP's claim of landslide victory in the ongoing Lok Sabha election as a complete fantasy. Briefing media in New Delhi, he asserted that it will be impossible for BJP to replicate the results it made in the last elections in 2019. He claimed that the strongholds of BJP have shown low voter turnout. Mr Tharoor also claimed that Congress candidates and the INDIA Alliance had attracted enthusiasm. **<><>PALLAVI/1156 HRS**

**VISHNU::DIVYA TSP-I 21.05.2024**

**WB- AMIT SHAH & JP NADDA**

Senior BJP leader and Home and Cooperative minister Amit Shah will visit West Bengal tomorrow for election campaign. He will join a public meeting in Kanthi Lok Sabha constituency. Later he will join three public meetings in Ghatal, Purulia and Bankura in support of party's Lok Sabha candidates.

BJP national president J P Nadda will attend public meetings in support of party's Kolkata Uttar and Kolkata Dakshin Lok Sabha

constituencies in West Bengal tomorrow. Later he will join a road show in support of party's Barasat Lok Sabha candidate.

**<><><> KALYAN LAHA/KOLKATA/MAIL/0107 HRS**

**NT. IPL CRICKET**

In IPL Cricket, Kolkata Knight Riders, KKR defeated Sunrisers Hyderabad, SRH to book a place in the final with a convincing eight wicket win, at the Narendra Modi Stadium in Ahmedabad, this evening. KKR successfully surpassed the target of 160 set by SRH, reaching 164 for two in just 13.4 overs. Skipper Shreyas Iyer with 58 runs from 24 balls and Venkatesh Iyer with 51 runs off 28 balls, remained unbeaten for KKR.

Earlier, opting to bat first, Hyderabad were bowled out for 159 in 19.3 overs. Rahul Tripathi was the top scorer for Hyderabad, scoring 55 runs from 35 balls. For Kolkata, Mitchell Starc took three wickets. Starc was adjudged the Player of the Match.

Tomorrow, Rajasthan Royals will take on Royal Challengers Bengaluru in the Eliminator at the same venue. The winner of the Eliminator will face SRH in the Second Qualifier on Friday. While the final match will be played on Sunday.

**UP RALLIES**

In Uttar Pradesh, star campaigners of different political parties will campaign for the sixth and seventh phase of elections.

Prime Minister and Senior BJP leader Narendra Modi will address political rallies in Basti and Shravasti constituencies. BJP leader and Chief Minister of Uttar Pradesh, Yogi Adityanath will campaign in Jaunpur, Basti, Sultanpur, Siddharth Nagar and Balrampur districts, while BJP leader and Chief Minister of Madhya Pradesh, Mohan Yadav will campaign in Maharajganj, Kushinagar and Jaunpur.

Bahujan Samaj Party Chief, Mayawati will campaign in Sultanpur, while Samajwadi Party Chief, Akhilesh Yadav will address a rally in Azamgarh district.

**<><>SUSHIL CHANDRA TIWARI/LUCKNOW/MAIL/0629**

Campaigning for remainig two phases of Lok Sabha Elections is in full throttle as top leaders hold marathon rallies in the poll bound states.

Prime Minister and Senior BJP leader Narendra Modi yesterday said that I.N.D.I. Alliance is anti-women and they oppose reservation for the women. Addressing a women only gathering in his parliamentary constituency Varanasi, PM said that women were not safe during the

regime of Samajwadi Party and Congress but now under Yogi Adityanath leadership in UP, women are more safe and secure. He will address two more rallies in Uttar Pradesh today.

On the other hand, Congress President Mallikarjun Kharge addressed a Press Conference in Chandigarh yesterday. He said, Haryana and Punjab are considered quite prosperous, but still unemployment and inflation is at its peak in these states. Samajwadi party chief Akhilesh Yadav also addressed a political rally in Bhadohi in support of TMC candidate Lalitesh Pati Tripathi yesterday. He said that BJP is not going to win even 140 seats in the country.

<><><>